TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు | తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 292 | శనివారం జూన్ 28 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## ఈ నెల 29న నిజామాబాద్‌కు అమిత్ షా



నిజామాబాద్:
ఈ నెల 29న కేంద్రమంత్రి అమిత్ షా నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. నిజామాబాద్‌లోని పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం ఒంటిగంటకు బేగంపేట విమానాశ్రయం చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్ పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. దీని కోసం భాజపా విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

## - జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్





హైదరాబాద్,జూన్27:
మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## గోదావరి నదిపై ప్రాజెక్ట్ కడితే బనకచర్ల వివాదం ఉండేది కాదు: మంత్రి ఉత్తం

సూర్యాపేట
సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో పర్యటించారు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి. మండలంలోని జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఉత్తం కుమార్ రెడ్డి. జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకానికి జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ గా నామకరణం చేశామని అన్నారు. ఈ పథకం కి మూడు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసామని.. ఈ ప్రాజెక్ట్ ద్వారా పది వేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టు కట్టి ఉంటే బనకచర్ల వివాదం ఉండేది కాదని అన్నారు మంత్రి ఉత్తం.

2లో..



## అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు భూ కేటాయింపులు రద్దు చేసిన హైకోర్టు

హైదరాబాద్:
అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది.



## నేను ఫోన్ ట్యాపింగ్ బాధితుడ్ని..నన్ను విచారణకు పిలవండి: ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై బీజేపీ ఎంపీ రఘునంద న్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేసులో సిట్ విచారణ ఎటు పోతుందో అర్థం కావడం లేదన్నారు. తాను దుబ్బాక ఉప ఎన్నికల టైమ్ లోనే తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఫిర్యాదు ఇచ్చానని, కానీ ఇప్పటివరకూ తనను సిట్ విచారణకు పిలవలేదన్నారు. కానీ ఈ కేసుకు సంబంధం లేని కాంగ్రెస్ నేతలను విచారణకు పిలుస్తున్నారన్నారంటూ అసహనం వ్యక్తం చేశారు.

2లో..



## హైదరాబాద్ లో ఒక్క నెలలోనే ఇన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులా..

### - 3 వేల మందికి పైగా దొరికిపోయారు..

## నిన్న జూరాల.. నేడు మంజీర

» సర్కార్ అసమర్థతకు నిదర్శనం
» మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,జూన్27:
జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు.

2లో..



2 లో

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

ములుగు,జూన్27:
ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు.

## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

- వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శ



సంగారెడ్డి,జూన్27:
ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు.

02

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

- ఇలాంటి వివక్ష గతంలో ఎప్పుడూ చూడలేదు
- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ విమర్శలు




హైదరాబాద్,జూన్27:
ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

02

# సంపాదకీయం

## దారి మరిచిన ఎస్‌సీవో!




ఆర్భాటంగా ఏర్పడటం, ఘనంగా లక్ష్యాలు చాటుకోవటం, కీలక సమయాల్లో మొహం చాటేయటం ప్రాంతీయ సహకార సంస్థలకు అలవాటుగా మారింది. సంక్షుభిత ప్రపంచంలో సమస్యలు రావటం సహజమే అయినా, దేశాల మధ్య తలెత్తే విభేదాలు అలాంటి సంస్థల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఆ సంస్థల వల్ల ఉద్రిక్తతలు ఉపశమిస్తాయనుకోవటం అమాయకత్వమని రుజువు చేస్తున్నాయి. సరిగ్గా 24 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) అవస్థ అలాగే ఉంది.ఆ సంస్థ రక్షణ మంత్రుల స్థాయి శిఖరాగ్ర సదస్సు రెండు రోజులు జరిగి గురువారం చైనాలోని చింగ్‌దావ్‌లో ముగిశాక విడుదల కావాల్సిన ఉమ్మడి ప్రకటన భారత్ కారణంగా మూలన పడింది. ఆ ప్రకటనపై సంతకం చేసేందుకు మన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించటంతో చేసేదేమీ లేక ఉమ్మడి ప్రకటన ఆలోచనే విరమించుకున్నారు. ఈ సదస్సుకు మన దేశంతోపాటు చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాన్, కిర్గిజ్ రిపబ్లిక్, కజఖ్‌స్తాన్ తదితర దేశాల రక్షణమంత్రులు హాజర య్యారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం ఎలా అనే అంశంపై సదస్సు జరిగింది.ఎస్‌సీవో 2001లో షాంఘైలో ఏర్పడినప్పుడు అది అందరిలో ఆశలు రేకెత్తించింది. ఎందుకంటే మధ్య ఆసియా దేశాల భద్రత, అభివృద్ధిపైనే ప్రధానంగా కేంద్రీకరిస్తామని సంస్థ తెలిపింది. భారత్, చైనాల మధ్య ఏనాటి నుంచో సరిహద్దు వివాదాలున్నాయి. ఇక పాకిస్తాన్ నాలుగు దశా బ్దాలుగా సరిహద్దు చొరబాట్లను ప్రేరేపిస్తూ ఉగ్రవాద ఘటనలకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎస్‌సీవో వల్ల చైనా, పాక్‌లతో ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందన్న ఆశ ఉండేది. 2005 నుంచి మన దేశం పరిశీలక హోదాలో సదస్సులకు హాజరవుతూ వచ్చింది. 2017లో రష్యా అధినేత పుతిన్ చొరవతో భారత్ పూర్తి స్థాయి సభ్యదేశమైంది. కానీ, సభ్య దేశాల వ్యవహార శైలి దేని దారి దానిదే! ఎస్‌సీవో స్థాపనలో కీలక పాత్ర పోషించిన చైనాయే 2020 జూన్‌లో వాస్తవాధీన రేఖ(ఎల్‌ఏసీ)వద్ద చొరబాటు యత్నం చేసింది. చైనా సైన్యం రాళ్లతో, కర్రలతో, రాడ్లతో దాడి చేసి 21 మంది మన జవాన్ల ప్రాణాలు తీసింది. అంతకుముందూ, ఆ తర్వాతా చైనా తీరు అదే.తాజా శిఖరాగ్ర సదస్సులో విభేదాలకు దారితీసిన అంశం ఆశ్చర్యం కలిగిస్తుంది. మొన్న మార్చిలో పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) మిలిటెంట్లు జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేసి పలువురు పాక్ సైనికులను హతమార్చారు. పాక్ సైన్యం కూడా ప్రతీకార దాడికి దిగి ఆ ఘటనలో పాల్గొన్న మిలిటెంట్లలో అత్యధికుల్ని కాల్చిచంపింది. ఆ మరుసటి నెలలో కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో పాక్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు నిరాయుధులైన పర్యాటకులపై దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ రెండు దాడుల్లో కేవలం బలూచిస్తాన్ ఘటనను ఉమ్మడి ముసాయిదా ప్రకటన ప్రస్తావించి పెహల్‌గామ్‌ను మినహాయించింది. ఆ ఉదంతం తర్వాత మన దేశం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయటం, పాక్ సైన్యం దాడుల్ని తిప్పికొట్టడానికి వారి వైమానిక స్థావరాలను ధ్వంసం చేయటం పతాక శీర్షికలకెక్కాయి. ఆ ఘటనల పరంపర జరిగి నిండా నెల్లాళ్లు కాకుండానే ఎస్‌సీవో ఎలా మరిచి పోతుంది? చైనా, పాక్‌ల మధ్య సాన్నిహిత్యం ఉంది గనుక ఆ దేశం చెప్పి నట్టల్లా ఆడి ఉమ్మడి ప్రకటన రూపొందించటం, దానిపై మన దేశం సంతకం చేయాలని కోరుకోవటం తెలివితక్కువతనం కాదా? అసలు ఇలాంటి తీరుతెన్నులు సమష్టి తత్వాన్ని దెబ్బ తీస్తాయన్న స్పృహ ఉండొద్దా?ఎస్‌సీవో స్థాపించిన కాలంకన్నా ఇప్పుడు ప్రాంతీయంగా సవాళ్లు ఎన్నో రెట్లు పెరిగాయి. ఉగ్రవాదం వల్ల ఈ ప్రాంత శాంతికీ, భద్రతకూ ముప్పు ఏర్పడుతోంది. దేశాల మధ్య పరస్పరం అవిశ్వాసం కూడా గతంతో పోలిస్తే ఎంతగానో పెరిగింది. ఈ సమయంలో ఎస్‌సీవో వంటి సంస్థ ఈ సమస్యలకు అర్థవంతమైన పరిష్కారం ఆలోచించాలి. కానీ జరిగిందంతా వేరు. ఈ సదస్సులో ప్రసంగించిన రాజ్‌నాథ్ సింగ్ అన్నట్టు రాజ్యేతర శక్తుల వల్లా, ఉగ్రవాద ముఠాల వల్లా ప్రమాద కరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి వెనకున్న దేశాలు ఆ పరిస్థితుల పర్యవసానాలను ఎదుర్కొని తీరాలని కూడా ఆయన అన్నారు. రాజ్‌నాథ్ ప్రసంగంలో పెహల్‌గామ్, 'ఆపరేషన్ సిందూర్' ప్రస్తావనకొచ్చాయి. అయినా ముసాయిదా ప్రకటన వాటిని మరిచినట్టు నటించింది.ఎస్‌సీవోను సభ్యదేశాలు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి తప్ప సమష్టిగా అడుగులేయాలన్న సంకల్పం ప్రదర్శించటం లేదు. ఈ సంస్థ చాటున తన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్‌ఐ)నూ, పలుకుబడినీ పెంచుకోవటమే చైనా ఎజెండా. సంస్థను మధ్య ఆసియా దేశాలకు మించి విస్తరింప జేయాలన్న ఉద్దేశంలోని ఆంతర్యం కూడా అదే. ఇక రష్యాకు ప్రధానంగా పాశ్చాత్య దేశాలతో లడాయి ఉంది. వాటిని ఎదుర్కొనటానికి సంస్థ ఎంతో కొంత తోడ్పడుతుందన్న ఆశ ఉంది. ఎస్‌సీవోను చిత్తశుద్ధితో నిర్వహిస్తే ఈ ప్రాంత దేశాలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎస్‌సీవో వాటా 23 శాతం. ప్రపంచ జనాభాలో వాటా 42 శాతం.సంస్థ పెట్టినప్పుడు సభ్య దేశాలమధ్య సైనిక సహకారం, నిఘా నివేదికల్ని పంచుకోవటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం, విద్య, ఇంధనం, రవాణా రంగాల్లో సహకరించుకోవటం వంటి ఉద్దేశాలున్నాయి. కానీ ఇవన్నీ మరిచి ముఠాలు కట్టి నచ్చినవారికి అనుకూలంగా వ్యవహరించదల్చుకుంటే ఇలాంటి సంస్థలెందుకు? ఈ గంభీరమైన లక్ష్య ప్రకటనలెందుకు? అందుకే ఎస్‌సీవో తీరు మారాలి.

# నిన్న జూరాల.. నేడు మంజీర

మొదటి పేజీ తరువాయి

సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎస్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్–బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు
## మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

మొదటి పేజీ తరువాయి

తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷–టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు భూ కేటాయింపులు రద్దు చేసిన హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది.

## నేను ఫోన్ ట్యాపింగ్ బాధితుడ్ని..నన్ను విచారణకు పిలవండి: ఎంపీ రఘునందన్ రావు

మొదటి పేజీ తరువాయి

తాను అసలు ఫోన్ ట్యాపింగ్ బాధితుడినని, తనను విచారణకు పిలవకుంటా ఎవరెవరినో పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసును గాంధీ భవన్, జూబ్లీహిల్స్ మధ్య పంచాయతీలా మార్చారని, సిట్ కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు రఘునందన్ రావు. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా తన ఫోన్ ట్యాపింగ్ కు గురైందన్నారు. పోలీసులు విచారణకు పిలిస్తే వాంగ్మూలం ఇస్తానని చెప్పారు.మరో వైపు ఇవాళ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పీఎస్ లో పోలీసులు ఆయనను ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆయన స్టేట్ మెంట్ ను రికార్డ్ చేశారు పోలీసులు.

2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు దర్యాప్తు అధికారులు తేల్చిన సంగి తెలిసిందే. 4013 ఫోన్ నంబర్లను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు అండ్ టీమ్ ట్యాపింగ్ చేసినట్లు తేలింది. ఫోన్ ట్యాపింగ్ బాధితులు 618 మంది ఉండగా.. ఇందులో పొలిటికల్ లీడర్లు కూడా ఉన్నారు.618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు కూడా ఉండటం గమనార్హం. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు ట్యాప్ అయినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

## గోదావరి నదిపై ప్రాజెక్ట్ కడితే బనకచర్ల వివాదం ఉండేది కాదు: మంత్రి ఉత్తం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చి జాన్ పహాడ్ పనులను పరిశీలించామని.. పనులు వేగవంతం చేయకుంటే కాంట్రాక్టర్, చీఫ్ ఇంజనీర్ల మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి ఉత్తం. పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల తెలంగాణ ప్రాంతం దెబ్బతిన్నదని అన్నారు ఉత్తం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని అన్నారు.రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలు మంజూరు చేసామని అన్నారు.

లక్షలు కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం కడితే కూలిపోయిందని.. ఇరిగేషన్ మీద పదహారు కోట్ల రూపాయలు అప్పు కడుతున్నామని అన్నారు ఉత్తం. హరీష్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడని.. హరీష్ రావు జోసబ్ గోబెల్స్ రావు గా నామకరణం చేసుకోవాలని అన్నారు మంత్రి ఉత్తం.

## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

మొదటి పేజీ తరువాయి

ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు.

అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్ళుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ లో ఒక్క నెలలోనే ఇన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులా..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ లో జూన్ నెలకు సంబంధించి డ్రంక్ డ్రైవ్ కేసుల వివరాలు వెల్లడించారు పోలీసులు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో జూన్ నెలలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో సుమారు 3 వేల 353 మంది వాహనదారులు పట్టుబడ్డట్టు తెలిపారు పోలీసులు. పాత కేసులు కూడా కలుపుకొని జూన్ నెలలో 5 వేల 321 చార్జిషీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు పోలీసులు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డవారిలో 133 మందికి జైలు శిక్ష కూడా పడినట్లు తెలిపారు.ఈ ఏడాది ఇప్పటిదాకా నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు గాను కోర్టు రూ. 1 కోటి 4 లక్షల 87 వేల 600 ఫైన్ విధించినట్లు తెలిపారు పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపితే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. హైదరాబాద్ సిటీలో ఎక్కడిక్కక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిస్తూన్నప్పటికీ కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. మద్యం సేవించి వాహనం నడపడం మంచిది కాదని... మీ ప్రాణాలు ప్రమాదంలో పడటమే కాకుండా కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పోలీసులు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
శనివారం జూన్ 28 2025

# పూరిజగన్నాథున్ని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
నిజామాబాద్ నగర పాత గంజ్ ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పూరిజగన్నాథ రథోత్సవానికి ముఖ్యఅతిదిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో దిష్టితీసి రాతయాత్రను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రాథోత్సవాన్ని తలపించేల మన ఇందూర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరిజగన్నాథుని రథయాత్రకు దర్శించుకోలేని భక్తులకు ఇందూర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారని అన్నారు.శ్రీకృష్ణ తత్వాన్ని, మహా భగవత్ సమస్త మానవాళి జీవనానికి గల ప్రాముఖ్యతను గత వారం రోజులుగా భక్తులకుభాసప్తాహం ద్వారా తెలియజేశారని



అన్నారు.శ్రీకృష్ణుడు సకల శుభాలను అందించి భక్తుల కష్టాలను తీర్చేటటువంటి స్వామి నకు దర్శనమిస్తారని అన్నారు. కలియుగంలో పూరిజగన్నాధుని రూపంలో స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నారని ఆ థయాత్రలో స్వామిని దర్శించు కోవడం రథసేవ చేయడం మహాభాగ్యమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పూరిజగ న్నాథుని అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని



ఆకాంక్షించారు.కేంద్ర ప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుందని అన్నారు అందులో భాగంగా పూరి జగన్నాథ్ ఆలయా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఇందూర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మా ణానికి స్థలం మరియు ఆలయ నిర్మాణనికి సహకరిస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది కృపాకర్ రెడ్డి,సిద్ద బలరామ్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఇంటి వద్ద ముగ్గు వేసి మార్కింగ్

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ**
**- డివిజన్ అధ్యక్షులు కందికంటి నరేందర్ గౌడ్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
నిజామాబాద్ నగరంలోని 35వ డివిజన్ కు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వారికి సంబంధించిన స్థలాల్లో శుక్రవారం ముగ్గువేసి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కందికంటి నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. డివిజన్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయన్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
నిజామాబాద్ నగరంలోని బన్సల్ కళాశాలలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9 ప్రారంభించారని తెలిపారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే దాదాపుగా 60 లక్షల మంది విద్యార్థుల మెంబర్షిప్ తో అతిపెద్ద విద్యార్థి ఆర్గనైజేషన్ నిరంతరం విద్యార్థి సమస్యల కోసం పనిచేస్తున్నసంస్థ ఎబివిపి అని తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ దేశంలో ఎక్కడ ఏ విద్యార్థికి కష్టం వచ్చినా అది కాశ్మీర్ నుండి కన్యాకుమారి అటాక్ నుండి కటక్ వరకు ఏ విద్యార్థికి కష్టం వచ్చినా అండగా ఉంటూ ఆ విద్యార్థి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు కూడా పని చేసే విద్యార్థి సంస్థ ఎబివిపి అని తెలిపారు. మిగతా విద్యార్థి సంస్థలు వాళ్ల వాళ్ల రాజకీయ పార్టీల మనుగడ కోసం రాజకీయ పార్టీల అధికారాన్ని తీసుకురావడం కోసం పని చేస్తే ఒక్క ఏబీవీపీ మాత్రం ఈ దేశంలో కేవలం విద్యార్థి సమస్యలపైనే, ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన నిజాయితీగా పని చేస్తున్నసంస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, గణేష్, ప్రేమ్, శశాంక్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు





# సీఎం రేవంత్ పదవి తుమ్మితే ఉడిపోయేలా ఉంది

**- రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేక పోయారు**
**- బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**




నిజామాబాద్ నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమెర్జెన్సీ టైం చీకటి రోజులు.. ఇందిరా గాంధీ కేవలం ప్రధాని పదవిని కాపాడుకోవడానికి ఎమర్జెన్సీ నిర్వహించారని విమర్శించారు. ఇందిరాగాంధీ ఓ నియంతలా వ్యవహరించారన్నారు. అంబెద్కర్ రాజ్యాంగాన్నిఇందిరా గాంధీ అపహాస్యం చేసిందన్నారు. ఎమెర్జెన్సీలో అనేక మంది బిజెపి, ఇతర ప్రతిపక్ష నేతలను జైల్లో వేశారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు తమ ఆత్మాభిమానాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. ఢిల్లీకి గులాంలాగా కాంగ్రెస్ నేతలు పనిచేయాలసిందేనన్నారు. తప్పుడు హామీలతో ఎన్నికల్లో గెలవడం కాంగ్రెస్ కు అలవాటేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ది కుటుంబ పాలన.. గాంధీలపేరుతో కాంగ్రెస్ నేతలు కాలం వెల్లదీన్నారని తెలిపారు. సీఎం రేవంత్ ఇప్పటి వరకు 42 సార్లు ఢిల్లీ వెళ్లినా... ఇప్పటికి రాహుల్ అపాయింట్మెంట్ దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు. సీఎం రేవంత్ పదవి తుమ్మితే ఉడిపోయేలా ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడటం లేదని తెలిపారు. అధికారంలో ఉన్నన్ని రోజులు దండుకోవాలని సీఎం, మంత్రులు, నేతలు చూస్తున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదన్నారు. సీఎం రేవంత్... అరెస్ట్ లతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొసాల పునాదుల మీద ఏర్పడిందన్నారు. సీఎం రేవంత్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు.
ఎంపీ అర్వింద్ వల్లే తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యం అయిందని తెలిపారు.

# మాత జ్ఞాన సరస్వతి ఆధిస్సులతోవిద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- డోర్నకల్ శాసన సభ్యులు,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలం,కొత్తూరు (సి) గ్రామంలోని ఉన్నత పాఠశాలలో, గ్రామానికి చెందిన దాత శ్రీ దయ్యాల నాగేశ్వర్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన మాత జ్ఞాన సరస్వతి విగ్రహం మరియు సభ వేదికను ఘనంగా ఆవిష్కరించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై,మాత జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు,అనంతరం మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యతను వివరించారు. “విద్య వల్లే వ్యక్తి వికాసం సాధ్యం, మాత జ్ఞాన సరస్వతి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి,” అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ అంబటి వీరభద్రం గౌడ్ సిరోల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొండపల్లి కరుణాకర్ రెడ్డి డీఈవో శ్రీ రవీందర్ రెడ్డి ఎంఈఓ శ్రీ లచ్చిరామ్ నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీ మలిశెటి వేణు పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# హెూంగార్డుల విభాగానికి వులెన్ జాకెట్స్ పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
నిజామాబాద్ జిల్లా
హెూంగార్డ్స్ విభాగానికి శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఉలెన్ జాకెట్స్ పంపిణీ చేశారు. వర్షాకాలం, చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతదన్నముందు జాగ్రత్తలో నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం, చలి కాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, విధినిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్సెక్టర్ సతీష్, వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులు ఉన్నారు.

# బస్తీ దవాఖానాల్లో నూతన వైద్యుల నియామకం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 27 :**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ లోని బస్తీ దవాఖానాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. గతంలో జరిగిన నియామకాల్లో నాగారం, ఖానాపూర్ బస్తీ దావకానలలో ఇద్దరు రాజీనామా చేయగా మరియు బోధన్ లో నూతనంగా మంజూరు అయినది కాగా మొత్తం మూడు వైద్యాధికారుల పోస్టులకు ముగ్గురిని ఎంబిబిఎస్ అర్హత గల వారిని నియమించినట్లు తెలిపారు. వీరిలో డాక్టర్.రేణి మనీష్ కుమార్ (ఖానాపూర్) , డాక్టర్ టి ఆర్ శ్రావణ లక్ష్మి (బోధన్) డాక్టర్ మహమ్మద్ షాదాబ్ (నాగారం) బస్తీ
ధవాకానాలలో పనిచేసే విధంగా నియామక పత్రాలు అందజేసినట్లు వైద్యాధికారిని తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ సమయపాలన పాటించాలని సూచించారు. బస్తీ ధవాకానకు వచ్చే వారు ముఖ్యంగా పేద ప్రజలు ,కూలీలు మురికివాడల్లో నివసించే ప్రజలని వారి ఆరోగ్యం కోసం పాటుపడాలనీ ఈ సందర్భంగా తెలియజేశారు.




# సెక్యూరిటీ కార్మికుడికి రావలసిన వేత్తనం ఇప్పించిన రాష్ట్ర కార్మిక నాయకుడు

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 27 :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం “కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ” గాజులరామారం పరిధిలోని లో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడం జరిగింది... నాదిష్ అనే కార్మికుడికి ఈ ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం 24,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాదిష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి సెక్యూరిటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేత్తనం 24,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు నాదిష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...



# మంత్రిని కలిసిన బేడ బుడగ జంగం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 27 :**



ధర్మపురి శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ,వికలాంగుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంధర్భంగా బంజారాహిల్స్ మినిస్టర్ కోటర్స్ లో బేడ బుడగ జంగం నాయకులు కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. బేడ బుడగ జంగం జేఏసీ చైర్మన్ తూర్పాటి హనుమంతు, జేఏసీ గౌరవా చైర్మన్ తూర్పాటి జగదీశ్వర్, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గగనం శేఖర్, జేఏసీ కోశాధికారి తూర్పాటి శ్రీనివాసులు, జేఏసీ సోషల్ మీడియా అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులు దూపం అంజనేయులు, బి జె హెచ్ పి ఎస్ కోశాధికారి తూర్పాటి చిన్న కోటయ్య, బి జె హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు మిరియాల తిరుపతయ్య, బి జె హెచ్ పి ఎస్ కార్యదర్శి గగనం రాజు, తూర్పాటి జంగయ్య, మంత్రివర్గంలో చోటు కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో బేడ బుడగ జంగాలకు ఒక ఎకరం పొలం కమిటీ హాల్ కు ఏర్పాటు చేసేలా చూడాలని కోరడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్ (మన వెలుగు) జూన్ 27 :**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్రావు మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడి వెంకట్ రెడ్డి గారు మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సత్యపాల్ గారు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కొడంగల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సత్యపాల్ మాట్లాడుతూ పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ఈరోజు అనర్హులకే ఇల్లు ఇస్తున్నడని అసత్య ప్రచారం చేస్తున్నారు . అవి జనాలు నమ్మే పరిస్థితి లో లేరు అని హెచ్చరించారు ఈ విధంగా ప్రతి ఊర్లో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ప్రభుత్వం గతంలోనైనా ప్రస్తుతమైన మా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే మెరుగైన విద్యా బోధన

**- పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి**

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు)**

**జూన్ 27 :** పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట, మండలంలో . విద్యార్థులు మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు అందజేస్తామని యూత్ నాయకుడు బండి రమేష్ అన్నారు. శుక్రవారం నర్సింహులపేట గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 35 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇబ్బందులు ఉంటే తెలపాలని కోరగా పదవ తరగతి విద్యార్థులు మాకు మార్కర్ బోర్డు అవసరం ఉందని చెప్పగా వెంటనే వారం రోజుల్లో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మంచిగా చదువుకుని తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి బాల్య మిత్రులు కొండబత్తిని రవికుమార్, బండి రమేష్, హాస్టల్ సిబ్బంది అనిల్, మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# రుద్రారం అంజిల్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



రుద్రారం గ్రామానికి చెందిన అంజిల్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి గత వారం కింద మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి విట్టల్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. వీరితోపాటు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న సుజిత్ రావు

మెట్‌పల్లి పట్టణంలోని మెట్ పల్లి లో జరుగుతున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మరియు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాటు మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మిట్టపల్లి మహేష్, మొగిలి రాజేందర్, కోరే రాజ్ కుమార్, ముద్దం ప్రశాంత్, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థల కబ్జా నివారణకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సత్వర స్పందన

**- పార్కు స్థలంలో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి**

**- నకిలీ పత్రాలతో 1200 గజాల పార్కు స్థలాన్ని 470 గజాలకు మార్చి కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- పబ్లిక్ పార్క్ కు చెందిన గోడను తిరిగి నిర్మించి, ఆ స్థలాన్ని ప్రభుత్వ హక్కుగా పునరుద్ధరించాలి**





**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 27**

కుత్బుల్లాపూర్ జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్లు 218 & 214/A పరిధిలోని హుడా లేఔట్లలో (పర్మిట్ నంబర్లు: 4689/ఎమ్/ఎఫ్/2000 & 5945/ఎమ్ పి 2/ఎఫ్/2000) ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షుడు శేఖర్ హైడ్రా కమిషనర్ రంగనాథ్కు వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా రంగనాథ్ తక్షణమే స్పందించి, "పర్యావరణ పరిరక్షణ, పార్కుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి" అంటూ జిహెచ్ఎంసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ వేగవంతమైన స్పందన పట్ల అసోసియేషన్ తరఫున కాలనీ అధ్యక్షుడు శేఖర్ సభ్యులు స్థానిక వాసులు హైడ్రా కమిషనర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ప్రభుత్వ పార్కులు ప్రజల హక్కు %-% వాటిని కాపాడటం ప్రభుత్వాధికారుల బాధ్యత," అనే కమిషనర్ వ్యాఖ్య ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రభుత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యానికి పార్కులు అత్యంత అవసరం. అధికారుల ఇటువంటి స్పందన ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని నిలబెడుతుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ , నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చందు, బాలరాం, ఈశ్వర్ రెడ్డి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్

# ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి, ఖానాపూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ఉట్నూర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులను జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు, ఎమ్మెల్సీ దండే విట్టల్ గారు, శుక్రవారం పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అబ్దుల్ ఖయ్యూం గారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. వారు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై, మంజూరైన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా...

**● మీ ముఠా రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు...**

**● అవగాహన లేని మీరు?ల అసత్య ప్రచారాలు నమ్మకండి...**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో ప్రాథమిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోమాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న అసత్య ప్రచారాలకు స్వస్తి పలికేందుకు నిజానిజాలను ప్రజలకు సమాజానికి తెలిసే విధంగా సమాచారం అందించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసామని వారన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బయ్యారం మండలంలో కొంతమంది అవగాహన అనుభవం లేని వ్యక్తులు నాపై కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. బయ్యారం మండలం అభివృద్ధి పథంలో నడుస్తుంటే బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఓర్చుకోలేక ముఠా రాజకీయాలను ప్రోత్సహిస్తూ మండల నలుమూలల అక్కడక్కడ డబ్బులు ఇచ్చి కొంతమంది ఏజెంట్లను నియమించి ఇక్కడ పరిస్థితులు సమకూర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై పార్టీ పై ఎలా దుష్ప్రచారం చేయాలో ట్రైనింగ్ ఇవ్వడంలో ఆ ముఠా నాయకురాలు ఆరితేరిపోయిందని వారు దుయ్యబట్టారు. ముఠా నాయకురాలు ఆదేశాలను అందుకున్న ఇక్కడ ఏజెంట్లు వారికి అనుకూలమైన వార్తలు మరియు సమాచారాలు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చులకన చేయాలని కంకణం కట్టుకుని ఆ మూట నాయకురాలు తిరుగుతున్నారని విమర్శించారు. మీ ఉడత ఊపులకు పిట్ట బెదిరింపులకు భయపడే లేదని వారు స్పష్టం చేశారు. గతంలో ఈ శిలాఫలకం మీద ఉన్న పేర్లను ఆసరాగా చేసుకొని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో వచ్చిన నిధులుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు మడ్డిపడ్డారు. నిజానికి గత ప్రభుత్వంలో జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు గారి సహకారంతో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గారు గ్రాంట్ నుండి రూ. 17 కోట్ల 50 లక్షల నిధుల మంజూరైయాయి ఈ నిధులకు ఆ ముఠా నాయకురాలుకు ఎటువంటి సంబంధం లేదు. ఆ మంజూరైనా నిధుల నుండి కేవలం లక్ష్మీ నరసింహ పురం కోడిపుంజుల తండాలో మాత్రమే శిలాఫలకాలను రాష్ట్ర మంత్రులతో చేపించామని ఈ శంకుస్థాపనకు ఆ శంకుస్థాపన సంబంధం లేదని, నాడు నేడు మంజూరు చేసిన నిధులకు జీ.వో కాపీలతో సహా ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మీకు దమ్ముంటే ఎవరొస్తారో రాండి నేను బహిరంగ చర్చకు సిద్ధమని పిలుపునిచ్చారు.

# టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్ ఎన్నిక



టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి గా గడ్డం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగాస్థులూ ఎదురుకొంటున్న సమస్యలు పరిష్కా రంచడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తన మీద నమ్మకం తో కు రాష్ట్ర కార్యదర్శి పదవి ని బాధ్యతలను అప్పగించిన న రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు వెల్మల ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సివిల్ తగాదాలో తలదూర్చిన చండూరు ఏస్ఐ



తాస్కానిగూడెం కు చెందిన రైతు వెంకన్న అన్నదమ్ముల మధ్య భూ వివాదములో ఒక వర్గం పక్షం తీసుకుని ఏస్ఐ వెంకన్న నిన్న తనకు స్టేషన్ కు పిలిపించి తల మేద భుజాలపై పిడుగులు కొట్టారని తాస్కానిగూడెం చెందిన రైతు వెంకన్న విలపించారు నాకు న్యాయం చేయాలని ఎస్సై పై చర్యలు తీసుకోవాలని రైతు వెంకన్న అధికారులకు కోరారు సివిల్ వివాదం లో చండూరు ఎస్సై వెంకన్న జోక్యం పై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# దశదినకర్మలో పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి



ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్సీ నగర్ మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్ తల్లి క్రీ.శే.మెడబోయిన లక్ష్మి (జగదాంబ) దశదినకర్మ అంకుషాపూర్ రోడ్డు ఎన్ఎఫ్సి నగర్ లోని సిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని వారి చిత్రపటానికి పూల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట రెడ్డి, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కందుల కుమార్, మేకల నర్సింగ్ రావు, కొంతం అంజిరెడ్డి, బొక్క సత్తిరెడ్డి, వెంకట్ నారాయణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఓఈ ప్రతిభ గురుకుల కళాశాలలో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్



రోజున అలుగునూర్ సీఓఈ ప్రతిభ గురుకుల కళాశాలలో సీఐ శ్రీలత ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ శ్రీలత మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలో విద్యార్థినిలు చెడలవాట్లు మరియు డ్రగ్ బారిన పడుతున్నారని, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఇంస్టాగ్రామ్ మరియు ఫేస్బుక్ తో విద్యార్థులు నష్టపోతున్నారని అపరిచిత వ్యక్తులతోటి చాటింగ్ చేయడం మరియు సంభాషించడం వలన వారి యొక్క గోప్యతకు భంగం కలుగుతుందని, లేని అలవాట్లతో విద్యార్థులు నష్టపోతారని తెలియజేయడం జరిగినది. గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ మాధవి ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం జూన్ 28 2025

# మా అన్న అదరగొట్టేశాడు

# మంచు మనోజ్.

## తన సోదరుడు, నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప'పై తన అభిప్రాయాన్ని

తెలియజేశారు నటుడు మంచు మనోజ్. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. 'సినిమా చాలా బాగుంది. నేను అనుకున్న దానికంటే వెయ్యి రెట్లు బాగా వచ్చింది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా మరో స్థాయికి వెళ్తుంది. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా. మీ శ్రమకు తగిన ఫలితం దక్కాలని, పెట్టిన డబ్బు రెట్టింపుగా తిరిగి రావాలని కోరుకుంటున్నా' అని మనోజ్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనను భావోద్వేగానికి గురిచేశాయన్నారు. తన తండ్రి మోహన్‌బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'



# ఆస్కార్ అకాడమీలో కమల్ హాసన్‌కు చోటు..




భారతీయ నటులు కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానా గ్లోబల్ క్లబ్‌లో భాగమయ్యారు. ఆస్కార్ అకాడమీలోకి వీరికి ఆహ్వానం లభించింది. ఎంతోమంది హాలీవుడ్ నటీనటులతో పాటు ఆస్కార్ ఓటింగ్ ప్రక్రియలో మన నటులు భాగమయ్యారు. ఈ ఏడాది ఆస్కార్ అకాడమీలో చోటుపొందిన వారి జాబితాను ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తాజాగా విడుదల చేసింది. ఇందులో నటులు కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు దర్శకురాలు పాయల్ కపాడియా, భారతీయ ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా ఉన్నారు. ఆస్కార్‌కు నామినేట్ అయ్యే చిత్రాల్లో ఫైనల్ ఎంపిక ప్రక్రియలో వీరికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. ఈ ఏడాది కొత్తగా 534 మంది సభ్యులను ఆహ్వానించినట్లు అకాడమీ తెలిపింది. ప్రతిభావంతులైన వీరికి అకాడమీలో చోటు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంది.19 ఇతర విభాగాల్లోని నటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలను ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆహ్వానించింది. ఈ సంవత్సరం చోటు సొంతం చేసుకున్న 534 మందిలో 41 శాతం మంది మహిళలు ఉన్నట్లు తెలిపింది. ఇక వచ్చే ఏడాది మార్చి 15న ఆస్కార్ వేడుక జరగనుంది. జనవరి 12 నుంచి 16 వరకూ నామినేషన్ ప్రక్రియ జరగుతుంది. నామినేషన్‌ల పరిశీలన తర్వాత తుది జాబితాను జనవరి 22న ప్రకటించనున్నారు.

## సర్దార్‌తో మృణాల్ రాకకు వేళయ్యింది!

ఎంచుకున్న పాత్రలతోనే గుర్తుండిపోయే తారలలో మృణాల్ ఠాకూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇప్పుడామె సర్దార్‌తో తన ఎంట్రీకి సమయమైందని అంటోంది. ఇదంతా తన రాబోయే సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' కోసమే. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తిన 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా రూపొందుతుంది. ఈ సినిమా వచ్చే నెల 25న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే కౌంట్‌డౌన్ మొదలైందని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో మరోసారి జస్సీ పాత్రలో నవ్వులు పూయించనున్నారు అజయ్. తన భార్య కోసం స్కాట్లాండ్‌కు వెళ్లిన జస్సీ ఓ యుద్ధంలో చిక్కుకుంటాడు. ఆ తర్వాత ఏమైందనేదే ఈ సినిమా కథాంశం. ఇందులో పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది మృణాల్.

# రూట్ మార్చిన రామ్ పోతినేని



టాలీవుడ్ ట్రెండ్ మారింది. లవ్ స్టోరీస్, యాక్షన్ ఎపిసోడ్లను పక్కకు పెట్టి హారర్, మైథాలజీ, సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాల వైపుగా అడుగులేస్తోంది. హనుమాన్, విరూపాక్ష, పొలిమేర, కల్కి చిత్రాలను ఆడియన్స్ కొత్తగా ఫీలై హిట్స్ ఇవ్వడంతో వీటిపై నిర్మాతలు, దర్శకులు దృష్టి పెడుతున్నారు. ఇక ఇండస్ట్రీలో ఏది నడిస్తే అదే ఫాలో అవ్వాల్సిన పరిస్థితి హీరోలది. ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోతున్నారు. చిరంజీవి విశ్వంభర, ప్రభాస్.. నిఖిల్ స్వయంభు, తారక్–త్రివిక్రమ్ కథలు సోషియో ఫాటసీ అండ్ మైథాలజీ రిలేటెడ్ ఫిల్మ్స్ చేస్తున్నారు. మైథాలజీ మాత్రమే కాదు సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాలకు సై అంటున్నారు హీరోస్. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్టులపై ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ జోనర్‌లోకి ఎంటర్ కాబోతున్నారు రామ్ పోతినేని. మాస్ ఇమేజ్ కోసం పరుగులెత్తి యూ టర్న్ తీసుకున్న రామ్ ఇప్పుడు అతీంద్రియ శక్తుల కాన్సెప్ట్ కథతో రాబోతున్నాడట. ఈ కథ ఫస్ట్ రానా నుండి చైతూ ఆపై రామ్ దగ్గరకు వచ్చినట్లు తెలుస్తోంది. కిశోర్ అనే కొత్త దర్శకుడి ఛాన్స్ ఇస్తున్నాడట రామ్. ఈ సినిమాను ఆర్కా మీడియా నిర్మిస్తుండగా రానా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకాతో బిజీగా ఉన్న ఈ ఎనర్జటిక్ స్టార్ ఈ ఇయర్‌ఎండింగ్ నుండి ఈ ప్రాజెక్టును పట్టలెక్కించనున్నాడని టాక్. మొత్తానికి టాలీవుడ్ మారుతోంది. రొటీన్ మాస్ కథలను పక్కనపెట్టి విభిన్న కథలతో సినిమాలు చేసేందుకు కుర్ర హీరోలు ముందుకు వస్తున్నారు. ఇక ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి.




# ప్రియాంకా చోప్రాలో మెచ్చుకోదగ్గ విషయమేం లేదు

## - మాజీ ప్రపంచ సుందరి కామెంట్స్

నటి ప్రియాంకా చోప్రా పై మాజీ ప్రపంచ సుందరి (1999) యుక్తా ముఖి కీలక వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లో పాల్గొన్న రోజుల్లో ప్రియాంక తన సూచనలు తీసుకుందని చెప్పారు. అయితే, ఆమెలో తనకు నచ్చిన విషయం ఏమీ లేదన్నారు. ప్రియాంక తనతో స్నేహంగా ఉండేది కాదని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు."1999లో నేను ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుపొందాను. ప్రియాంక నా జూనియర్. 2000లో ప్రియాంక అందాల పోటీలో పాల్గొంది. తను కూడా ప్రపంచ సుందరిగా విజయాన్ని అందుకుంది. పోటీలకు సిద్ధమవుతున్నప్పుడు ఆమె నన్ను సంప్రదించింది. నా నుంచి పలు సూచనలు, సలహాలు అడిగి తెలుసుకుంది. కొన్ని విషయాల్లో ఆమెను గైడ్ చేశాను. ఆమె తల్లిదండ్రులు, నా కుటుంబసభ్యులతో మాట్లాడేవారు. పోటీలకు సంబంధించిన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అయితే ఆమెలో నచ్చిన విషయాలంటూ ఏమీ లేవు. ఆమె నన్ను ఒక పోటీలా చూసేది. నా వల్ల తన ఫేమ్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భయపడింది. నిజం చెప్పాలంటే, ఈ సమయంలో ఆమె గురించి నన్ను అడగటం సరికాదు" అని ఆమె చెప్పారు. అనంతరం బాలీవుడ్ నటీమణులు జూహీ చావ్లా, ఐశ్వర్యారాయ్ గురించి మాట్లాడారు. "జూహీ చావ్లా నాకు సీనియర్. 1984లో ఆమె భారత్ తరఫున అందాల పోటీలో పాల్గొన్నారు. ప్రపంచ సుందరిగా నేను గెలుపొందిన తర్వాత ఆమె నాతో మాట్లాడారు. నేను చాలా అందంగా, ఎత్తుగా ఉన్నానని మెచ్చుకున్నారు. ఐశ్వర్యా రాయ్, సుస్మితా సేన్ కూడా నాకెంతో సపోర్ట్ ఇచ్చారు. నాతో చక్కగా మాట్లాడారు. వాళ్లెవరూ నన్ను పోటీగా చూడలేదు. నాతో మర్యాదపూర్వకంగా మాట్లాడేవారు" అని వివరించారు.ప్రపంచ సుందరిగా గెలుపొందిన యుక్తా ముఖి ఆ తర్వాత సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. 2002లో విడుదలైన 'పైసా' అనే బాలీవుడ్ మూవీలో యుక్తా ముఖి కీలక పాత్ర పోషించారు. అనంతరం ఆమె చిత్రాల్లో వర్క్ చేసినప్పటికీ అనుకున్న విజయాన్ని అందుకోలేకపోయారు.




### గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

# రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

# ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగే పండగ

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలఅయింది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా మోహన్ బాబు నిర్మించారు. మలయాళ స్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ బడా స్టార్ అక్షయ్ కుమార్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున రిలీజ్ చేయగా ప్రీమియర్స్ ను మంచి స్పందన రాబట్టింది. ముఖ్యంగా తమిళ నటుడు శరత్ కుమార్ ఈ సినిమాలో నాథనాథుడి క్యారక్టర్ లో గంబీరమైన వాయిస్ తో మెప్పించాడు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో మహాదేవ శాస్త్రిగా జీవించేసాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ ఛాలెంజింగ్ పాత్రలో ఒదిగిపోయింది. ఇక మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రెబల్ స్టార్ ప్రభాస్. సినిమాలో కీలకమైన 40 నిముషాల ఎపిసోడ్ ను ప్రభాస్ నిలబెట్టేసాడు. ప్రభాస్ డైలాగ్స్ విషయంలో రైటర్ పెన్నుకు పదును పెట్టాడు. ప్రభాస్ పెళ్లి డైలాగ్ కు థియేటర్స్ హోరెత్తాయి. ఇక శివయ్య కు తన కన్ను దానం చేసే సీన్ సినిమాకే హైలెట్ గా నిలిచింది. క్లైమాక్స్ లో తన అద్భుతమైన నటనతో మంచు విష్ణు ప్రేక్షకులతో కంటతడి పెట్టించాడు.

కన్నప్పలో అదరొగొట్టేలా రుద్ర పాత్ర

